# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబర్ 18, 2012

13 వ శా. స. X సమావేశం, వాల్యూం -- VI నంబరు -- 2

శక సంవత్సరం – 1934, భాద్రపదం – 27

**TUESDAY, THE 18th SEPTEMBER, 2012**

**13 L.A. X SESSION, VOL— VI No. - 2**

**27 - Bhadra, 1934 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

శ్రీమతి టి. సత్యవేద కుమారి

శ్రీమతి ఎ. చంద్రభాగ

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(10వ సమావేశం : రెండవ రోజు)**

**మంగళవారం, సెప్టెంబర్ 18, 2012**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

3. ప్రకటన

సభ సక్రమ నిర్వహణకు సభ్యులు సహకరించుట గురించి

4. తీర్మానము

'ముస్లిమ్‌ల అమాయకత్వం' అను సినిమాను నిషేధించుటకు భారత ప్రభుత్వానికి సిఫార్సు చేయుట గురించి

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## మంగళవారం , సెప్టెంబర్ 18వ తేది , 2012

....

ఉ.9.00

**(THE HOUSE ASSEMBLED AT 9.00 A.M., WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Good morning Sir.

MR. SPEAKER: Very good morning. I have received the following Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar Garu and others regarding the need to cancel the (26) Government Orders, which are under judicial scrutiny is disallowed.
2. Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others regarding the need to adopt a resolution for formation of separate Telangana State is disallowed.
3. Adjournment Motion given notice of by Sri G. Srikanth Reddy Garu and others regarding the need to discuss power situation in the State is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Garu and others regarding the need to roll back hike in prices of Diesel and LPG is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the need to amend Excise Act for the development of Toddy Tappers is disallowed.
6. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu regarding the need to release water into left canal of Nagarjuna Sagar is disallowed.

All the Adjournment Motions are disallowed. Now we shall go into the Question Hour. We will begin with Question No.5557

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

That is already in the Court. Let us run the House.

(ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యులు " ఇచ్చేది, తెచ్చేది మేమే అని చెప్పిన కాంగ్రెస్ ఎం.ఎల్. ఏలు తెలంగాణా పై నోరు విప్పాలి", "తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో వెంటనే తీర్మానం చేయాలి" అన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు వచ్చారు)

దయచేసి సహకరించండి. Let us go into the Question Hour. Please co-operate.

(పోడియం వద్దనున్న టిఆర్ఎస్ పార్టీ సభ్యులు "తెలంగాణా పై తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి", "జై తెలంగాణా", " జై జై తెలంగాణా" అంటూ నినాదాలు చేశారు)

Let us go into the Question Hour. Please co-operate. ప్రశ్నోత్తరాల సమయాన్ని వృధా చేసుకోకండి. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. Let us go into the Question Hour. Please co-operate.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి "కళంకిత మంత్రులను బర్తరఫ్ చేయాలి", " అవినీతి మంత్రులను బర్తరఫ్ చేయాలి " అంటూ నినాదాలు చేశారు)

Let us go into the Question Hour.

(ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సభ్యులు, స్వతంత్ర అభ్యర్థి అయిన డా.ఎన్.జనార్ధన్ రెడ్డి పోడియం వద్దకు వెళ్లారు)

You are a Floor Leader Lakshminaraya garu, please at least you go back. మీరు నిరసన తెలపడానికి, మీ ఆవేదనను వ్యక్తపరచడానికి వేరే మార్గాన్ని ఎంచుకోండి. ప్రశ్నోత్తరాల సమయాన్ని వృధా చేసుకోకండి. Try to understand. Please call back your Members. Let us go into the Question Hour. I appeal to the Members to please go back to your seats.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడిని, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ని నేను ఒకటే కోరుతున్నాను. ప్రజా సమస్యలు అనేకమున్నాయి, వాటి గురించి తప్పకుండా చర్చించాలని వారు బి.ఏ.సిలో అంటే, తప్పకుండా చర్చిద్దామని అన్నాము. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కార విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలియజేయాలనే ప్రయత్నంలో భాగంగా, హౌస్‌ని రన్ చేయడానికి సహకరించాలని వారిని కోరుతున్నాను. I am not demanding, I am making an appeal. ఈ సభ సక్రమంగా నిర్వహించబడడానికి కోపరేట్ చేయవలసిన బాధ్యత వారికి కూడా ఉంది. మీరు నిన్న అపీల్ చేసిన తరువాత కూడా వారు కొత్త సాంప్రదాయాన్ని సృష్టించడానికి ప్రయత్నం చేశారు. నేను దీనిని ఖండిస్తున్నాను. సభను నడపడానికి వారు కూడా సహకరించాలి. I am not demanding. I am making an appeal to cooperate with the Chair and to run the House. Sir, we strongly object the use of placards depicting such type of words. అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలియజేస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, we understand that your job has become extremely difficult. We have Government, but no governance. Sir, the Government of the day is accountable to this House as per the Constitution of India. The Speaker is the repository of this House. When we come to you, we expect to be heard. We want to reflect the people's problems.

SRI T. HARISH RAO (Siddipet): Is it not the people's problem?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, this is the problem. (pointing at the Members who were interrupting the House) We are not being able to reflect the people's problems. Sir, you have to come to the rescue of this august House. Assurances given to you in the BAC are not being implemented. We need a clean Government. We have a thoroughly dishonest Government. Courts have convicted Ministers and they are still continuing as Ministers.

ఉ.9:10

It is an unfortunate situation. As a democrat, I am not saying except that we do not have governance. Sir, you are expected to protect this House from the virus of non governance. We expect you to rise to the occasion and to restore Democracy in our State and in our Country as per the spirit of Democracy. Sir, the House does not run, the House is not given an opportunity, Members cannot take part in the debates, and this is very unfortunate Sir. We request you to allow us because electricity problem touches all regions; all people, especially our farming community. Sir, we need to discuss it. We need to find a solution. We need to hold the Government of the day responsible and we want collective responsibility but not collective irresponsibility. Sir, it is imperative that Ministers who are dishonest should not be continued as Ministers and they should be dismissed immediately.

(INTERRUPTIONS)

SRI D. SRIDHAR BABU: Sir, he is a very senior legislator and learned member and he has held various positions in the Government. We strongly condemn and I would like to request the Hon'ble Member to take back the words. He has mentioned Hon'ble Ministers as convicted Ministers. When the process is in the Court of law, when things are in subjudice and when things are not finalized, he has mentioned categorically as "convicted". He has to withdraw his words. They are not convicted as of now, they have been mentioned. Please try to understand. As a senior legislator, I request you to please take back your words. This is the honest Government. We are for an accountable and transparent Government. This is we are trying to reflect. Please take back your words. In this process we are asking the Leader of the Opposition and also the Hon'ble Members of the main opposition to cooperate with the Chair to run the House. We are making an appeal. That is also their responsibility.

(INTERRUPTIONS)

(''తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని'' తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు నినాదాలు చేయసాగారు)

(INTERRUPTIONS)

SRI P. ASHOK GAJAPATHI RAJU: My name has been taken and they are misleading the House, I am not misleading the House.

(INTERRUPTIONS)

శ్రీ ఈటెల రాజేందర్ ః సర్, నాకు ఒక అవకాశమివ్వాలి.

MR.SPEAKER: Rajender Garu, please call back your Members. దయచేసి మీ సభ్యులను వెనక్కి రమ్మనండి. మీకు అవకాశం ఇస్తాను.

("తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి'', '' జై తెలంగాణ, జై జై తెలంగాణ'', '' నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి'' అని తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

I request you to please call back your Members. I will take the opinion of all the Floor Leaders.

(నినాదాల కొనసాగింపు)

Every Party has its own agenda. We cannot run the House like this. తెలుగుదేశం పార్టీ ఉప నాయకుడు ప్రధాన ప్రతిపక్షం నుంచి అప్పీల్ చేస్తారనుకున్నాను. ఆయన వేరే అంశం పైన మాట్లాడారు. What can I do? I thought that he will come to the rescue of the Chair and assist in running the House.

(తెలంగాణ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలకు చెందిన సభ్యులు పోడియం నుంచి తిరిగి తమ తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః గౌరవ స్పీకర్ గారికి ధన్యవాదాలు. ఈ మధ్య కాలంలో చట్టసభలో మీరు చేపడుతున్న చర్యలు చూస్తున్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థల గౌరవం కాపాడాలని మీరు తపనపడుతున్న సందర్భంలో భారత అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటు సాక్షిగా భారత ప్రభుత్వం తరపున కేంద్ర హోం మంత్రి చిదంబరం గారు డిసెంబర్ 9వ తేదీన 11.30 గంటలకు 120 కోట్ల మంది ప్రజల సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం చర్యలు ప్రారంభిస్తున్నామని, సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. ఈ నెల 10వ తేది నాడు పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షం ప్రభుత్వాన్ని అడిగిన సందర్భంలో ఈ సమస్య పరిష్కారం కావల్సిందేనని చెప్పిన సందర్భం కూడా చూశాం. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతున్నారు. ప్రజాస్వామిక విలువలను కాపాడమని మేం అడుగుతున్నాం. ప్రజాస్వామ్యంలో అత్యుత్తమ వేదిక అయిన భారత ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోమని మాత్రమే మేం అడుగుతున్నాం. ఇప్పటివరకు 950 మంది ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలు తెలంగాణ రాష్ట్ర

ఏర్పాటుకోసం బలిపీఠం ఎక్కిన సందర్భం చూశాం. అవన్నీ తలచుకుంటే మనసుకు బాధ కలుగుతుంది. ఈ సభ 8 కోట్ల మంది హృదయస్పందనను తెలియజేస్తుందని ఆశించాం. ఈ సభ ప్రజలయొక్క అభిప్రాయాలను ప్రతిబింబించే వేదికగా ఉంటుందని ఇప్పటికీ అభిప్రాయపడుతున్నాం. 4.5 కోట్ల మంది ప్రజానీకం ముక్తకంఠంతో పార్టీలను, జెండాలను పక్కనపెట్టి మా బిడ్డలు చావకూడదని, తెలంగాణ ఏర్పాటుచేయమని రోడ్ల మీదకు వచ్చిన సందర్భం చూశారు. సకల జనుల సమ్మె సందర్భంలో ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసినపుడు ప్రపంచంలో ఇంత ప్రజాస్వామికమైన ఉద్యమాన్ని ఇపుడే చూశామని అప్రిషియేట్ చేశారు. ప్రధానమంత్రిగారు స్వయంగా ఆ సందర్భంగా ఏమి చెప్పారంటే, మాకు కొంత కుషన్ ఇవ్వండి, ఊపిరి పీల్చుకొనే సమయమివ్వండి, ఆరు నెలలలోపు ఈ సమస్య పరిష్కారం చేస్తామని స్వయంగా చెప్పారు.

ఉ.9.20

ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా ఈ సమస్య పరిష్కారం కోసం మెడ మీద కత్తి పెట్టకండి, కొంత టైము ఇవ్వండి, తప్పకుండా ఈ సమస్య పరిష్కారం చేస్తామని అనేక సార్లు చెప్పడం జరిగింది. కానీ ఈనాటికి కూడా ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఈ మధ్య కాలంలో వింటున్నాం "తెచ్చేది మేమే, ఇచ్చేది మేమే, కేంద్రంలో అధికారంలో ఉన్నది కూడా మేమే" అని కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు చెప్పింది. అధ్యక్షా, ఆ విధంగా మాట ఇచ్చింది కూడా మీరే. గతంలో ఏ ఉత్తరాన్ని అయితే మేము ప్రణబ్ ముఖర్జీ కమిటీకి ఇచ్చామో, ఇవాళ తెలుగుదేశం పార్టీ కూడా దానికి మేము కట్టుబడి ఉన్నాం, అవసరమైతే మరొక లెటర్ ఇస్తామని అన్న సందర్భం కూడా చూసాం. పరకాల ఎన్నికల సందర్భంలో.....

(అంతరాయం)

దయచేసి ఆగండి. ఇది మా బాధండీ.

MR.SPEAKER: Let the Member talk. No interruptions please....

శ్రీ ఈటెల రాజేందర్ : పరకాల ఎన్నికల సందర్భంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "తెలంగాణా ప్రజల హృదయాలలో ఏముందో మాకు తెలుసు, ఆ సమస్య పరిష్కారం కావాలని మేము కోరుతున్నాము" అని వారు కూడా మాట్లాడిన సందర్భం ఉంది ఈవేళ ఇది ఒక గొప్ప సందర్భం. ఈ అసెంబ్లీలో ఉన్న అన్ని పార్టీలలో యునానిమిటీ ఉంది. ఇవాళ మీరు అభిప్రాయాలు చెబుతున్నారంటే అది మీ పార్టీల అభిప్రాయమా, లేదా మీ ప్రాంతాల అభిప్రాయమా తేలవలసిన అవసరం ఉంది. మాకు తెలిసీ పార్టీలకు అభిప్రాయముంటే అది ప్రాంతాల వారీగా ఉండదు. ఒక పార్టీ ఒక అభిప్రాయాన్ని చెబితే ఆ అభిప్రాయాన్ని అన్ని ప్రాంతాల వారు గౌరవించే సాంప్రదాయం ఉంది. ఈవేళ కేంద్ర ప్రభుత్వం కూడా చర్చలు జరుపుతున్నది. సమస్య పరిష్కారం ఒక కొలిక్కి వచ్చే ఆస్కారం ఉంది. కాబట్టి దయచేసి

భేషజాలకు పోవడానికి ఇది సమయం కాదు, తెలంగాణా ప్రజల మనోభావాలను ఇంకా దెబ్బతీసే ప్రయత్నం చేయకండి, ప్రజాస్వామ్య విలువలను మంట గలిపే ప్రయత్నం చేయకండి అని మనసారా కోరుకుంటున్నాను. కేవలం 5 నిమిషాల్లోనే ఈ సమస్యకు సంబంధించి ఈ సభలో తీర్మానం చేసే ఆస్కారం ఉంది. కాబట్టి నేను అన్ని పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి సహకరించండి. ఈ తీర్మానాన్ని ఆమోదింప చేయండని కోరుతున్నాను.

రెండవ విషయం ఎస్, మేము అడుగుతున్నాం, 56 సంవత్సరాల చరిత్రలో ఈ కరెంటు సంక్షోభం ఏర్పడడానికి కారణం సమైక్యవాద పాలకులేనని మేము నమ్ముతున్నాం. మా పంట పొలాలకు నీళ్లు అందనిది మీ వల్లనే, ఇవాళ మా పిల్లలకు ఉద్యోగాలు రానిది మీ వల్లనే. కాబట్టి మా తెలంగాణా ప్రజల సమస్యల పరిష్కారానికి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటే పరిష్కారం కాబట్టి ఆ సమస్య పరిష్కారం కాకుండా ఈ ఇనిస్టిట్యూషన్ ముందుకు పోవాలనే భావన తప్పు. ప్రతి రోజూ, ప్రతి మూలలా విద్యార్థులు గానీ, తెలంగాణా ఉద్యోగులు గానీ, తెలంగాణా న్యాయవాదులు గానీ ఆందోళన చేస్తున్నారు. స్పీకర్ గారు ప్రజా విలువలను కాపాడాలని ప్రయత్నం చేస్తున్న సందర్భంలో మా ఆకాంక్షని, మా ప్రజల అభిప్రాయాలని ఈ సభ ద్వారా ఆమోదింప చేస్తారని, ఆ తీర్మానానికి మీరు కూడా సహకరిస్తారని మా తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ తరపున మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి గారా? ప్రాంతానికి ముఖ్యమంత్రి గారా?

MR.SPEAKER: Leave it at that.

శ్రీ ఈటెల రాజేందర్ : తీర్మానం ప్రవేశ పెడితే వీగిపోతుందని ముఖ్యమంత్రి గారంటున్నారు. ఎట్లా వీగిపోతుంది? కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే, సోనియా గాంధీ గారు, ఆమోదిస్తే వాయలార్ రవి గారు ఆమోదిస్తే......

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

బాధ్యత లేని మాటలు మాట్లాడవద్దు. మనం చిన్న పిల్లలం కాదు. మనం బాధ్యత కలిగిన వాళ్లం. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. మా ప్రాంత ప్రజలు మీకు ఓట్లేయలేదా, మా ప్రాంత ప్రజలు మీకు అక్కర లేదా? మా ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను మీ ఎన్నికల మేనిఫెస్టోలో కావచ్చు, మీ యుపిఎ ఎజెండాలో కావచ్చు, రాష్ట్రపతి గారి ద్వారా చెప్పించింది కావచ్చు, ప్రధాన మంత్రి గారి ద్వారా చెప్పించింది కావచ్చు, సోనియా గాంధీ గారు – భారతీయ జనతా పార్టీ కరీంనగర్ వేదిక మీద "ఎస్, తెలంగాణా సమస్యకు పరిష్కారం కావాలి" అని చెప్పిన తరువాత ఇన్ని రకాలుగా కమిట్‌మెంటు జరిగిన తరువాత దీన్ని అమలు చేయకపోతే మోసం అంటారా, ప్రజాస్వామ్యం అంటారా తేల్చాలని మీ ద్వారా ప్రభుత్వానికి అప్పీల్

చేస్తున్నాను. దయచేసి మరొకసారి ప్రజాస్వామ్య విలువలను కాపాడండి, తీర్మానాన్ని ఆమోదించండి, ప్రజల సమస్యను పరిష్కారం చేయమని తమరిని కోరుతున్నాను.

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి) ః అధ్యక్షా, ఇవాళ కీలకమైన సమయంలో మన శాసన సభ జరుగుతున్నది. కేంద్రంలో తెలంగాణా విషయంలో అలజడి ప్రారంభమైంది. తెలంగాణా ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే అని జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదే పదే చెప్పిన విషయం మనకందరికీ తెలుసు. సార్, కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణా రాష్ట్ర ఏర్పాటును వెంటనే ప్రారంభం చేయాలని కోరుతూ శాసన సభలో తీర్మానం చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. సార్, నేను మీకు మనవి చేసేది ఏమిటంటే తీర్మానం వీగిపోతుందని అనడానికి ఆస్కారం లేదు. కాంగ్రెస్ పార్టీని విప్ జారీ చేయమనండి, తెలుగుదేశం పార్టీ మరుక్షణంలో విప్ జారీ చేస్తామని ఇది వరకే ప్రకటించింది. ఇవాళ ఇతర పార్టీలు కూడా ఆలోచించే పరిస్థితి ఉంది. అవసరమైతే భారత రాజ్యాంగాన్ని సంస్కరించైనా సరే తెలంగాణా సమస్యకు పరిష్కారం చేయాలని కోరుతూ శాసన సభలో తీర్మానం చేయవలసిన ప్రాధాన్యత ఏర్పడుతున్నది. ఇప్పటికే 800 మంది యువతీ యువకులు ఆత్మ బలిదానం చేసుకున్నారు. ఈవాళ ఉద్రిక్త వాతావరణం ఉన్నది.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిటి, మీరు ఏ అంశాలను ప్రస్తావిస్తున్నారు?

శ్రీ గుండా మల్లేష్ ః సార్, ఇంత కంటే ముఖ్యమైన సమస్య ఉన్నదా? సమస్య పరిష్కారం కోసం.....

MR.SPEAKER: Are you making an appeal to run the House smoothly? సభను సజావుగా నడపడానికి మీరు అప్పీల్ చేయండి.

శ్రీ గుండా మల్లేష్ ః సార్, శాసన సభ ప్రత్యేకంగా ఒక తీర్మానం చేసి అవసరమైతే పార్లమెంటులో రాజ్యాంగ సంస్కరణ చేసైనా సరే వెంటనే తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు చేయవలసిన గంభీరమైనటువంటి సమస్య ఇది. అందువల్ల శాసన సభలో ఈ తీర్మానం పెట్టాలి. ఇప్పటికే 800 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వీధి పోరాటాలు మరలా ప్రారంభమవుతాయి. సకల జనుల సమ్మె అయిపోయింది. ఇక ఏమీ కాదని భ్రమిస్తే, ఆ భ్రమ తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదమున్నది. సార్, మేము శాంతియుత మార్గంలో తెలంగాణా సాధించాలని..... సార్ , మీరు చూసారు ఒక్క దెబ్బ ఎవర్నీ చెంప మీద కూడా కొట్టలేదు, తమకు తామే ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. ఈ ఆత్మ బలిదానాలు చేసుకున్న సంఘటన చరిత్రలో ఎక్కడైనా ఉందా? ఇంత ప్రాధాన్యత కలిగిన అంశం పైన ఈ శాసన సభ తీర్మానం చేయాలని సిపిఐ పార్టీ పక్షాన నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఇ.లక్ష్మీ నారాయణ (నిజామాబాద్ (అర్బన్)ః అధ్యక్షా, 2004, 2009 సంవత్సరాల ఎన్నికల్లో గెలిచి ఇవాళ అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలప్పుడు తమ మేనిఫెస్టోలో పెట్టిన అంశాన్ని గురించి మేము అడుగుతున్నాం. ప్రజల ముందు ఏ అంశాన్ని పెట్టారో ఆ అంశాన్ని అడుగుతున్నాం. 2009 ఎన్నికల్లో అన్ని ప్రాంత ప్రజల మనోభావాలను సేకరించి, స్వీకరించి కార్యకర్తల మనోభావాలను స్వీకరించి వాళ్లు మేనిఫెస్టోలో పెట్టిన అంశాన్ని మేము అడుగుతున్నాం. రాష్ట్రపతి ప్రసంగంలో పలికించిన అంశాలను మేము అడుగుతున్నాం. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన సమక్షంలో వివిధ పార్టీలు ఏ అభిప్రాయాన్ని వెలిబుచ్చారో ఆ అభిప్రాయాల మేరకు ఈ సభలో తీర్మానం చేయమని అడుగుతున్నాం. ఏ అంశం కోసమైతే తెలంగాణా లోని 900 మంది యువతీ యువకులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా బలి పెట్టారో ఆ అంశాన్ని అడుగుతున్నాం. ఏ అంశం కోసమైతే యావత్ తెలంగాణా ప్రజానీకం రోడ్లమీదకు వచ్చి ధర్నాలు, దీక్షలు, బందులు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు చేసారో, తూటాలను ఎదుర్కొని పోరాటం చేసారో ఆ అంశం గురించి అడుగుతున్నాను. ఈ అంశం విషయంలో తీర్మానం పెట్టవలసిన బాధ్యత మన సభకుంది. ముఖ్యమంత్రి గారు తీర్మానం వీగపోతుంది అని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ప్రజల ముందు ఆ అంశాన్ని పెట్టి, ఎన్నికల్లో గెలిచి, ఈ సభకు వచ్చి, ఈ సభలో తీర్మానం వీగిపోతుందని అనడం ఏదైతే ఉందో..... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలో కొనసాగే నైతిక హక్కు ఉందా అనే విషయాన్ని అడుగుతున్నాను.

అధ్యక్షా, పార్లమెంటులో సుష్మా స్వరాజ్ గారు ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరించండి, బిల్లు పెట్టండి అని నిలదీయడం జరుగుతున్నది. మేము కూడా చిన్న రాష్ట్రాల ద్వారా సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది, చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేయమని అడుగుతున్నాం. మీరు ఇచ్చిన మాటకు కట్టుబడి వ్యవహరించమని అడుగుతున్నాం. కేవలం ఒక అరగంట సమయంలో ఈ తీర్మానాన్ని చేసుకుని బర్నింగ్ సమస్యలైనటువంటి కరెంటుకి సంబంధించి గానీ, ఫీజు రీఇంబర్స్‌మెంటుకి సంబంధించి గానీ మిగతా సమస్యలన్ని పరిష్కారం కావడానికి అన్ని పక్షాలు సహకరించే విధంగా మీరు వ్యవహరించాలని కోరుతున్నాను.

ఉ. 9.30.,

శ్రీమతి వై.ఎస్.విజయమ్మ (పులివెందుల): అధ్యక్షా, నేను చెప్పేదేమిటంటే తెలంగాణ సమస్యతో పాటుగా మిగతా అన్ని సమస్యలతో రాష్ట్ర ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా తెలంగాణ సమస్యపై బి.ఏ.సి. సమావేశాన్ని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశపర్చి తమరు నిర్ణయం తీసుకోవచ్చు. తెలంగాణ అంశంపై రాష్ట్ర అసెంబ్లీలో ఏ నిర్ణయం తీసుకుంటారోనని తెలంగాణ ప్రజలు ఎంతో ఆశతో

ఎదురుచూస్తున్నారు. సమావేశాలు కేవలం ఐదు రోజులే ఉన్నాయి, అందులో ఒక రోజు ఏ చర్చ లేకుండా సభ వాయిద పడింది. కాబట్టి ఉన్న నాలుగు రోజులను సవ్యంగా జరుపుకుని అన్ని సమస్యలను సభలో చర్చించినట్లైతే ప్రయోజనం ఉంటుందని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ యొక్క అభిప్రాయం.

(సభ్యులు డా.నాగం జనార్ధన్ రెడ్డి , సర్వశ్రీ టి.హరీష్ రావు, ఇ.రవీందర్ రెడ్డి , శ్రీ కె.దయాకర్‌రెడ్డి లచే సభకు అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, గౌరవ సభ్యులు సభలో ఈ విధంగా వాదోపవాదాలు చేసుకుంటూ, ముష్టియద్ధాలు చేయడం దురదృష్టకరం. సభా మర్యాదను కాపాడవల్సిన అవసరం గౌరవ సభ్యులందరి మీద ఉందనే విషయాన్ని కొంచెం గమనించాలి. తెలంగాణ సమస్య అనేది కొన్ని సంవత్సరాల నుంచి నలుగుతున్న సమస్య. ఈ సమస్యను ఏదో ఒక రకంగా పరిష్కారం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఎప్పుడు కూడా మనం చరిత్రలో చూడలేదు. ఒక ప్రధానమైన అంశం పైన నిర్ధిష్టంగా ఒక నిర్ణయం తీసుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఏ విధమైన వైఖరిని కేంద్రం తెలియజేయకుండా కొన్ని నెలలుగా తెలంగాణ అంశంపట్ల నాన్చుడు దోరణిని అవలంభించడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతోందనే విషయాన్ని పెద్దలు గమనించాలి. ఒక విధమైన నిర్ధిష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించకపోవడం వల్ల రాష్ట్రం తెలంగాణ అంశంతో కాష్టంగా తగలబడుతోంది. అంతేగాకుండా రాష్టం అన్ని రంగాల్లో వెనుకబడుతోంది. రాష్ట్రంలో ప్రవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నాయి. అందువల్ల తెలంగాణ అంశంపై సభలో తీర్మానం ప్రవేశపెట్టినట్లైతే బాగుంటుంది. పార్టీల పరంగా కాకుండా పాంతాల పరంగా అభిప్రాయం చెప్పాలనుకుంటున్నప్పుడు, సభకు నా సూచనేమిటంటే, ఈ సభ నుండి కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం ద్వారా వెంటనే తెలంగాణ అంశంపై నిర్ణయాన్ని తేల్చి చెప్పండి అని తీర్మానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేంద్ర ప్రభుత్వం నాన్చుడు దోరణిని అవలంభించడం మంచిది కాదు, మా రాష్ట్రం రావణ కాష్టంగా తగలబడుతోంది, అభివృద్ధి కుంటుపడుతోందని చెప్పాలి. ఆ విధంగా మనం సభ నుండి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపుదాం అధ్యక్షా. ఆ విధంగా తెలంగాణ అంశంపై తీర్మానం చేసేందుకు ఏ పార్టీ కూడా అభ్యంతం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదు, ఎవరికీ కూడా నష్టం కలగదు. ఆ రకమైన తీర్మానం సభ ద్వారా చేసినట్లైతే కేంద్ర ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం సత్వరమే తీసుకుంటుందని నేను భావిస్తున్నాను.

రెండవ విషయమేమిటంటే, రాష్ట్రం అనేక సమస్యలతో సతమతమవుతోంది. వర్షాకాలపు సమావేశాలను కనీసం పదహేను రోజులైనా నిర్వహించమని బి.ఏ.సీ. సమావేశంలో మేం కోరడం జరిగింది.కానీ కేవలం ఐదు రోజుల్లో సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో ఒక రోజు ఏ చర్చ జరగకుండా సభ వాయిదా పడింది. ఉన్నది కేవలం నాలుగు రోజులే కాబట్టి

ఒక అరగంటలో తెలంగాణ అంశంపై తీర్మానం చేసి, మిగతా సమస్యలైన కరువు, కరెంటు, అధిక ధరలపైన సభలో చర్చించినట్లైతే రాష్ట్ర ప్రజలు కూడా సంతోషపడతారు. కాబట్టి తెలంగాణ అంశంపై సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుదాం. తదుపరి మిగతా సమస్యలపై సభలో చర్చించినట్లైతే బాగుంటుందనేది నా అభిప్రాయం.

డా.ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, పచ్చగా ఉన్న ఈ రాష్ట్రంలో చిచ్చు పెట్టింది ఒక ప్రధాన పార్టీ. 2000 వ సంవత్సరంలో అధికారం కోసం ఆరాటపడి, కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తెలంగాణ సమస్యను సృష్టించింది. ఆ తరువాత 2004 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీతో ఎన్నికల్లో పొత్తు పెట్టుకుని ప్రజలకు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! ہم کوکس موضوع پر بات کرنا ہے، آیا تلنگانہ کے موضوع پر یا ایوان کوکس طرح سے چلانا ہے، اس پر بات کرنا ہے، یہ بھی بتادیں تو اچھا ہوگا۔

డా.ఎన్. జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, I will defer to my Hon'ble colleague, వారిని మాట్లాడమనండి. నేను తరువాత మాట్లాడతాను.

(INTURRUPTIONS)

అధ్యక్షా, 2004 వ సంవత్సరంలో ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన పాత్రధారి. 2009 వ సంవత్సరం వరకు తెలంగాణ అంశాన్ని దాచిపెట్టింది. 2009 వ సవంత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ అయినటువంటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ కూడా మా భవిష్యత్ ఏమవుతుందోనని ఆ పార్టీ కూడా ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. వాళ్లకు మాటిచ్చారు. ఆ తరువాత ఏ విధమైన పొత్తు పెట్టుకోనటువంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో నెగ్గింది. తదుపరి 2009 డిసెంబర్ 9 వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి తెలంగాణ అంశంపై ఒక ప్రకటన చేశారు. ఆ తరువాత వారే మరో ప్రకటన చేశారు. తెలంగాణ అంశంపై కేంద్రం శ్రీ కృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. 2010 డిసెంబర్ మాసానికి శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. శ్రీ కృష్ణ కమిటీ నివేదిక అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఒక నిర్ణయం తీసుకుంటుందనే విధంగా కొన్ని వందల, వేల పర్యాయాలు కేంద్ర మంత్రులు మరియు అధికార పార్టీ ప్రతినిధులు చెప్పారు.

అధ్యక్షా, శ్రీ కృష్ణ కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేసి ఇప్పటికి ఇరవై ఒక మాసం పూర్తికావొస్తోంది. ఈ దేశంలో ప్రభుత్వం ఉన్నదా, నిద్ర పోతున్నదా అని నేను ప్రశ్నిస్తున్నాను. పార్టీలకు అతీతంగా మాట్లాడుకుందాం. ఈ రాష్ట్రం కేవలం ఈ రాజకీయ పార్టీల దుందుడుకు చర్యల వల్ల, వీళ్ల తాత్కాలిక స్వార్థపూరితమైనటువంటి రాజకీయం వల్ల, హ్రస్వదృష్టి వల్ల, ఉద్రేకాలు రెచ్చగొట్టడం వల్ల, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రాష్ట్రం సంక్షోభంలో పడింది. సభ జరగడమే కష్టతరమైంది.

అధ్యక్షా, ఇటీవలే ఐ.బి.ఎం. కంపెనీలో పనిచేసే కొంత మంది ఐ.టి. ఉద్యోగులు నాకు చెప్పారు. ఏమిటంటే, రాష్ట్రంలో ఒక రోజు బంద్ చేయడం వల్ల కంపెనీలోని ఎనభై మందిని హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు ఫ్లైట్‌లో తరలించి, ఉద్యోగం చేయిస్తున్నారు.

శ్రీ టి.హరీష్ రావు : సార్, అంశం ప్రక్కదోవ పడుతోంది. ఆయన ఏమి మాట్లాడుతున్నారు? తెలంగాణ ఉద్యమం వల్ల ఉద్యోగాలు పోతున్నాయా, తెలంగాణ ఉద్యమం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందా? సమస్య పరిష్కారం కావాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రం కావాలని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, మరి దాని గురించి చెప్పరేమి? తెలంగాణలో కరెంటు సరఫరా లేనందువల్ల ఆత్మహత్యలవుతున్నాయి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం లేనందున ఆత్మహత్యలవుతున్నాయి, నాణెనికి బొమ్మ, బొరుసు రెండు వైపులా ఉంటుంది సార్, కానీ వారు ఒక వైపు నుంచే మాట్లాడి సభను తప్పుదోవ పట్టిస్తుంటే, చూస్తూ మేం ఊరుకోం. It is a debate. మాకు కూడా మాట్లాడడానికి తమరు అవకాశం ఇవ్వాలి. మేం కూడా మాట్లాడతాం. ఇప్పుడు హౌస్‌లో you are taking opinion on the issue from all the Parties. కానీ, మీరు ఒక చర్చకు అవకాశం ఇచ్చినప్పుడు, ఆ చర్చలో మేం కూడా ఒక క్లారిటీ ఇవాల్సిన అవసరం ఉంది. చర్చ ప్రక్కదోవ పట్టినప్పుడు, ఈ సభ ద్వారా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా మాపైన ఉంది. ఐ.బి.యం. కంపెనీలో 80 మంది ఉద్యోగాలు పోయినాయనే విధంగా వారు చెబుతున్నారు కానీ, ఇవాల్టి వరకు తెలంగాణ రాష్ట్రం కొరకు 800 మంది విద్యార్థులు చనిపోయినారు, ప్రస్తుతం కూడా ప్రత్యేక రాష్ట్రం కొరకు రోజుకు ఒకరు చనిపోతున్నారు. తెలంగాణ సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక ఇబ్బందులు ఉన్నాయి. అటువైపు కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఆ కోణంలో కూడా సభలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

MR.SPEAKER: I am taking opinion.

శ్రీ టి.హరీష్ రావు: కాదు సార్, మీరు చర్చను పొడగించాలనుకుంటున్నారా, కానీ, ఇక్కడ చర్చ సరిగా జరగడం లేదు. సభను ప్రక్కదోవ పట్టించే విధంగా చర్చ జరుగుతోంది. సమస్యను ప్రక్కదోవ

పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి సభలో చర్చ సజావుగా జరిగేందుకు ప్రయత్నించమని తమరు వారిని కోరండి.

మిస్టర్ స్పీకర్: హరీష్ రావు గారు దయచేసి కూర్చోండి. జయప్రకాష్ నారాయణ్ గారు మాట్లాడండి.

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, ఐ.బి.యం. కంపెనీ ఉద్యోగులను 80 మందిని ఇక్కడి నుంచి బెంగుళూర్‌కు ఫ్లైట్‌లో తరలించి............

మిస్టర్ స్పీకర్: ఆ విషయాన్ని అంతటితో వదిలేయండి జయప్రకాష్ నారాయణ్ గారు,

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నుంచి సభకు అంతరాయం)

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ్: కేవలం తెలంగాణ అంశంపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తాత్సారం వల్ల రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.

MR.SPEAKER: That is not correct.

(తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుల నుంచి సభకు అంతరాయం)

ఉ.9.40

(ఈ దశలో టిఆర్ఎస్ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ టి.హరీష్‌రావు (మైక్ లేకుండా) ః సభ తప్పు త్రోవ పడుతోంది సార్, మీరు చర్చకు అవకాశమివ్వండి.

(అంతరాయం)

(ఈ శ్రీ టి. హరీష్ రావు మరియు శ్రీ దానం నాగేందర్ లచే అంతరాయం)

డా. నాగం జనార్ధన్ రెడ్డి (మైక్ లేకుండా)ః కూర్చోవయ్యా కూర్చో, మీ కన్టిట్యుయెన్సీకి వచ్చి నీ సంగతి చూస్తాం.

శ్రీ దానం నాగేందర్ (మైక్ లేకుండా) ః రౌడీ యిజం చేస్తారా? అక్కడ మాట్లాడు.. ఇక్కడ మాట్లాడొద్దు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. I appeal to the Members to kindly sit down.

(Interruptions continued)

Rajender Garu, you must advise your Members. We are really trying to regulate the business of the House. If they want to speak, we will give them an opportunity to speak.

(Interruptions)

This is not the way to run the business of the House. We can not run the business of the House like this. Now, Minister for Legislative Affairs.

శ్రీ డి.శ్రీధర్‌బాబు ః అధ్యక్షా, మేము గౌరవ సభ్యులను కోరుతున్నాం. Sir, we are sitting in this august House. This House is being run according to certain rules and procedures.

(Repeated Interruptions)

MR. SPEAKER: Now, the House is adjourned for half-an-hour.

**(The House then adjourned at 9-43 AM for half-an-hour)**

ఉ.**11.40**

**THE HOUSE RE-ASSEMBLED AT 11.48 A.M.**
**WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR**

MR. SPEAKER: All the questions are postponed. All the Papers including the agenda are deemed to have been laid on the Table of the House:

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1. A copy in each of the Audit Reports on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the years 2005-2006, 2006-2007, 2007-2008 and 2008-2009, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

2. A copy in each of the Annual Audit Reports along with Audited Annual Accounts of the Tirupati Urban Development Authority for the years 2007-2008 and 2008-2009, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

3. A copy of the Notification issued in G.O.Ms.No. 13, Department for Women, Children, Disabled & Senior Citizens WP), dated 19th March, 2012, as required under Section 19 (2) of the Prohibition of Child Marriage Act, 2006.

Now, I have an announcement:

## ప్రకటన

## సభ సక్రమ నిర్వహణకు సభ్యులు సహకరించుట గురించి

MR.SPEAKER: Soon after the adjournment of the House, I have convened a meeting with all the Floor Leaders and impressed upon them the need to cooperate with the Chair in transacting the business of the House to reflect upon the issues of the people at large, as decided in the meeting of the Business Advisory Committee. The representatives of each Political Party representing on the Floor of the august House have come up with their own proposals and there is no unanimity on the issues that have been deliberated upon in the meeting of the BAC. However, there is a unanimity that there is a need to ban the provocative movie called “Innocence of Muslims” which has been put on to Internet, which has been creating a lot of unrest amongst all. Sensing the unanimity among all the Political Parties in the House, on behalf of the House, I am moving the following resolution:

## తీర్మానము

## ‘ముస్లిమ్‌ల అమాయకత్వం’ అను సినిమాను నిషేధించుటకు భారత ప్రభుత్వానికి సిపార్సు చేయుట గురించి

MR. SPEAKER: This House unanimously resolved to request the Government of India to ban the provocative movie “Innocence of Muslims” through social media and other websites. This House urges the Government of India to initiate immediate action which would preserve the communal harmony and maintenance of peace. This House further urges the Government of India to enact an appropriate Legislation to prevent the social media from indulging in acts which are likely to influence adversely the sentiments of all the religions.

I deem it has the approval of all the Members of all the Political Parties. Accordingly, I declare that it has been adopted unanimously.

Now, let us move on to the Short Discussion on Power situation in the state.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా)ః తెలంగాణ గురించి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి రెప్రజెంట్ చేద్దాం సార్. ఇక్కడ కూడా సెంటిమెంట్స్ ఉన్నాయి. మా సెంటిమెంట్స్‌ను కూడా గౌరవించండి.

ఉ.11.50

శ్రీ టి. హరీష్ రావుః సార్, మాకు మైకివ్వండి సార్.

MR. SPEAKER: This is an appeal to the people to maintain peace and harmony. I expect all the Members to be part of this appeal. This has been decided in the meeting of the Business Advisory Committee as well as in the meeting of the Floor Leaders.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః కమ్యూనల్ హార్మనీ గురించి అసెంబ్లీలో తీర్మానం చేశారు. తెలంగాణా గురించి కూడా అసెంబ్లీలో తీర్మానం చేయండి సార్.

శ్రీ టి. హరీష్ రావుః ఇక్కడ మా సెంటిమెంట్స్ కూడా అవసరం లేదా సార్?

MR. SPEAKER: This is an appeal from all of us. ఇది మీ అందరి తరపున చేస్తున్న మనవేనండీ. All of us have joined in the appeal requesting the people to maintain peace and harmony.

శ్రీ జి. కిషన్ రెడ్డిః తెలంగాణా విషయమై కూడా అప్పీల్ చేయండి సార్.

MR.SPEKAER: Now, let us move on to the Short Discussion on Power.

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): اسپیکر صاحب! آپ نے آج سب فلور لیڈرس کو بات کرنے کا موقع دیا، لیکن مجھے بات کرنے کا موقع نہیں ملا۔ صاحب! آپ مجھے مائک دے دیجئے، سب لوگ اپنی اپنی سیٹوں پر واپس آجائیں گے۔

MR, SPEAKER: I can understand Mr. Akbaruddin Owaisi. I am sorry; I could not give you an opportunity to speak on the earlier occasion.

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితి మరియు భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి "జై తెలంగాణా... జై తెలంగాణా... తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి, నాలుగున్నర కోట్ల మంది తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

MR. SPEAKER: I have requested all the Members to cooperate with the Chair in transacting the Business. I have even convened a meeting with all the Floor Leaders and tried to implement the decisions taken in the meeting of the Business Advisory Committee. Unfortunately, there is no unanimity on some of the issues. I request you to please cooperate with the Chair. Now, let us move on to the Short Discussion on Power. దయచేసి విద్యుత్ సంక్షోభం పైన ప్రభుత్వం తరపు నుండి ఇచ్చిన నోట్ పైన మీరందరూ స్పందించండి. Let us go into the debate.

(తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి....అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు తిరిగి నినాదాలు కొనసాగించారు)

MR. SPEAKER: Once again, I am requesting the members to participate in the Short Discussion on Power situation.

SRI. AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Please give me the mike.

MR. SPEAKER: I understand Mr. Owaisi. I request you to please cooperate with the Chair to take up the agenda. Please resume your seats.

శ్రీ టి. హరీష్ రావుః మీరు అప్పీల్ చేసిన తరువాత వెళతాం సార్. మీరు ప్రభుత్వం తరపున అప్పీల్ చేయండి సార్.

MR.SPEAKER: Please resume your Seats.

డా. నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూలు)ః అది కూడా అప్పీలే సార్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు అప్పీల్ చేయండి సార్. (తమ స్థానం వద్ద నిలబడి)

MR.SPEAKER: Please resume your Seats.

శ్రీ టి. హరీష్ రావుః గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఒక అప్పీల్ చేయండి సార్.

MR.SPEAKER: Please resume your Seats. దయచేసి సహకరించండి. Let's go on into the Business of the House.

శ్రీ జి. కిషన్ రెడ్డిః తెలంగాణా సమస్యను పరిష్కరించాలని తీర్మానం చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించండి సార్.

MR.SPEAKER: Please resume your Seats. దయచేసి సహకరించండి. Let's go on into the Business of the House.

శ్రీ టి. హరీష్‌రావుః సార్, ఇదేమీ (తెలంగాణాపై తీర్మానం) ప్రజా సమస్య కాదన్నట్లు స్పీకర్ గారు వ్యవహరించడం దురదృష్టకరం. ఇంత కంటే పెద్ద ప్రజా సమస్య లేదు. ఇక్కడ మీరందరూ ప్రజా సమస్యలు మాట్లాడాలంటుంటే, మేమేదో వద్దన్నట్లు వుంది. ఇదే ప్రధానమైన సమస్య సార్. దయచేసి తీర్మానం చేయండి.

(''జై తెలంగాణా... జై జై తెలంగాణా.... తెలంగాణా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి''....అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు పదే పదే నినాదాలు కొనసాగించారు)

MR. SPEKAER: I adjourn the House to meet again at 9.00 a.m. on Thursday, the 20th September, 2012.

(The House then adjourned at 11.55 am to meet again at 9.00 a.m. on Thursday, the 20th September, 2012.)